క్లుప్తంగా

కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్ సీపీలో చేరిక



చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీలో బీసీలకు సముచిత స్థానం గౌరవం లభించాయని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ యాదవ్, పద్మదంపతులు యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన 50 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో శుక్రవారం చేరారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను బీఎల్‌వోలు శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 5 నుంచి పదో తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగిన విషయం విదితమే. మండల పరిధిలో 57 పోలింగ్ కేంద్రాలుండగా, ఒక్క గణపవరం గ్రామంలోనే 15 కేంద్రాలున్నాయి. ఈ పాఠశాలలో తొమ్మిది కేంద్రాలుండగా శుక్రవారంతో పోస్టల్ బ్యాలెట్ ముగియటంతో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి బారికేడ్లు, టెంట్లు, తాగునీరు, లైటింగ్, ర్యాంపు ఏర్పాటు పరిశీలించారు.

ట్రాన్స్‌ఫార్మర్ పగలకొట్టి రాగి తీగ చోరీ

శావల్యాపురం: మండలంలోని గుంటుపాలెం గ్రామంలో వ్యవసాయ భూములకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు గుర్తు తెలియని వ్యక్తులు పగలకొట్టి అందులో ఉన్న సామగ్రిని చోరీ చేసినట్లు రైతు పురేటి శ్రీనివాసరావు తెలిపారు. ఇలాంటి ఘటన మండలంలోని భాస్కర్‌నగర్, చినకంచర్ల పొలాల్లో ఇటీవల జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. స్థానిక పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా ఉండేలా పోలీసులు నిందితులను పట్టుకోవాలన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

నాదెండ్ల: మండలంలోని కనపర్రు గ్రామంలో కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 270 క్వార్టర్ సీసాలను కారు డిక్కీలో పెట్టుకుని నరసరావుపేట వైపు నుంచి కనపర్రు వైపుకు వెళ్తుండగా, సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు కారును ఆపి తనిఖీ చేశారు. కారులో గ్రామ టీడీపీ నాయకుడు ఉండటం గమనార్హం. అయితే పైరవీల అనంతరం గ్రామ నాయకుడి పేరును తప్పించి ఓ అనామకుడి పేరును నమోదు చేస్తున్నట్లు సమాచారం.

జగనన్న హయాంలో అభివృద్ధి పరుగులు

ఆసుపత్రుల నిర్మాణం నుంచి ప్రభుత్వ బడుల అభివృద్ధి వరకు సమకూరిన మౌలిక వసతులు

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వద్ద నుంచి నియోజకవర్గంలో అత్యధిక జనాభా నివసించే చిలకలూరిపేట పట్టణ పరిధిలో అనితర సాధ్యమైన అభివృద్ధి, సంక్షేమం కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి వాడలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీశాయి. ఒక వైపు వందల కోట్ల అభివృద్ధి, మరో వైపు వందల కోట్ల సంక్షేమ పథకాలు కొనసాగాయి.

ఇదిగో.. మార్పు

ఆరోగ్య వరప్రదాయిని ఏరియా ఆసుపత్రి

పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం జరుపుకుని ఎందరికో ఆరోగ్య వరప్రదాయినిగా మారింది. చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రి భవనం రూ.17.57 కోట్లతో నిర్మించారు. మరో రూ.2 కోట్లతో వైద్య పరికరాలు కొనుగోలు చేశారు. ఆసుపత్రి భవనం గత ఏడాది ఆగస్టు మూడో తేదీన ప్రారంభమైంది. ఆసుపత్రికి రిటైనింగ్ వాల్, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.9.5 కోట్లు ప్రభుత్వం అదనంగా మంజూరు చేసింది. అత్యవసర చికిత్సల కోసం 2023 సెప్టెంబర్ 30న ఆసుపత్రిలో స్మార్ట్ ఐసీయూ ఏర్పాటు చేశారు. దీంతో ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. గుండె సంబంధ చికిత్స కోసం అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే రూ.40 వేల విలువైన టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్లు ఇక్కడ అందుబాటులోకి ఉన్నాయి. దీంతో పాటు పట్టణ పరిధిలో అంబేడ్కర్ కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, సాంబశివ నగర్‌లో మూడు వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణం



వంద పడకల ఏరియా ప్రభుత్వాసుపత్రి



టిడ్కో గృహాలు

ఒక్కొక్కటి రూ. 95 లక్షలతో మూడు భవనాలు రూ. 2.85 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. ఇందులో ఇప్పటికే రెండు వైద్యశాలలు అందుబాటులోకి వచ్చి రోగులకు చికిత్సలు అందుతున్నాయి. మరో ఆస్పత్రి పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

ఇంగ్లిషులో పాఠాలు - తరగతులు డిజిటల్!

పేదల పిల్లలు విద్యాభ్యాసం చేసేందుకు అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకం కింద అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దారు. పట్టణ పరిధిలో ఈ పథకం కింద 25 ప్రభుత్వ పాఠశాలలు రూ.3.29 కోట్లతో ఆధునిక హంగులు సంతరించుకున్నాయి. ఈ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందజేస్తున్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య, డిజిటల్ తరగతులు అందుబాటులోకి వచ్చాయి. ఇక పట్టణంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ. 7.36 కోట్లతో 71 రోడ్ల నిర్మాణాలతో పాటు, రూ. 11.66 కోట్లతో 111 సీసీ డ్రైన్ల నిర్మాణం జరిగింది.

అమృత్ పథకం పనులు...

పట్టణంలో మంచినీటి సమస్య ఎప్పటి నుంచో వేధిస్తోంది. పట్టణ ప్రాంతాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి 2017లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిత అమృత్ పథకానికి చిలకలూరిపేట పురపాలక సంఘం ఎంపికైంది. అయితే రూ.149.80 కోట్లతో అమృత్ పథకం పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.40.91 కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ ఇచ్చింది కేవలం రూ.16.39 కోట్లు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.16.13 కోట్లు, పురపాలక సంఘం వాటా కింద రూ.92.24 కోట్లు. అయితే లోటు బడ్జెట్‌లో ఉండే పురపాలక సంఘం రూ.92.24 కోట్లు వెచ్చించే పరిస్థితి లేదు. 2017లో రాష్ట్ర మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ నిధులు విడుదల చేయించడంతో విఫలమయ్యారు. దీంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తన వాటాతో పాటు పురపాలక సంఘం



అంబేడ్కర్ కాలనీలోని డాక్టర్ వైఎస్సార్ యూపీహెచ్‌సీ

వాటా కింద రూ. 63 కోట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ పథకం కింద చెరువు వద్ద 9ఎంఎల్‌డీ ఫిల్టరైజేషన్ ల్యాండ్, 2 ఓవర్‌హెడ్ ట్యాంకులు, పట్టణ పరిధిలో కొత్తపైపులైన్ల ఏర్పాటు కలిపి ఇప్పటికీ 76 శాతం పనులు పూర్తి అయ్యాయి. సాగర్ కెనాల్ నుంచి మంచినీటి చెరువుకు పైపులైన్ పూర్తి అయితే పథకం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. పనులు పూర్తియితే పట్టణ ప్రజలకు నీటి సమస్య తొలగి, ప్రతిరోజూ ప్రతి వాడకు మంచినీరు సరఫరా చేసే పరిస్థితి ఏర్పడుతుంది.

టిడ్కో గృహాలు, ఇతర నిర్మాణాలు

పట్టణంలో సొంత ఇల్లు లేని పేదల కోసం మంచినీటి చెరువులకు వెళ్లే మార్గంలో 52 ఎకరాల్లో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలోని 4,512 గృహాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులందరికీ దాదాపుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. మరికొద్ది గృహాలు మాత్రమే సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్లు కావాల్సి ఉంది. ఇందులో 300 చదరపు అడుగుల వైశాల్యానికి సంబంధించిన 3,104 గృహాలను లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. రెండో ఫేజ్ కింద 1,008 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి. పట్టణంలో ఒక్క ప్రభుత్వ వసతి గృహం లేని నేపథ్యంలో రూ.2.5 కోట్లతో పంచాయితీ రాజ్ వసతి గృహాన్ని నిర్మింపచేసి ప్రారంభించారు. ఓగేరు వాగుపై రూ. 695.30 లక్షలతో వంతెన నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. పట్టణ పరిధిలోని పురుషోత్తమ పట్నంలో రూ. 2.50 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయి. దీనికి తోడు వివిధ సంక్షేమ పథకాల కింద వందల కోట్ల లబ్ధి ప్రజలకు చేకూరింది. దీనికితోడు పట్టణ పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.554.16 కోట్ల లబ్ధి చేకూరింది. దీంతో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నది సుస్పష్టం.



నాడు- నేడు కింద ఆధునీకరించిన ప్రభుత్వ పాఠశాల



అమృత్ పథకంలో భాగంగా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు పట్టణంలోని పలు వార్డుల్లో, మండలంలోని కొండ కింద ఉప్పరపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ప్రజలు అడుగడుగున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బెంగళూరు వంటి మహానగరాల్లో తాగునీటి సమస్య తలెత్తి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వినుకొండ ప్రజలకు మాత్రం మండు వేసవిలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ పట్టణాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. వినుకొండ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ స్టేడియం, వినుకొండ రామలింగేశ్వరస్వామి ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామసచివాలయాలు, అర్బన్‌హెల్త్ సెంటర్‌లు, ట్రామాకేర్ సెంటర్, పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోతుందని, గతంలో టీడీపీ నాయకులు ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఏబీఎం ఆస్తులు, ముస్లిం మైనార్టీ సోదరుల ఆస్తులు, సామాన్యులను బెదిరించి ఆస్తులను కబ్జా చేశారని గుర్తు చేశారు.

దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆంధ్రరాష్ట్రం

బొల్లాపల్లి: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఆంధ్రరాష్ట్రంలో అమలవుతున్నాయని ఇదీ ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బాగంగా మండలంలోని పేరూరుపాడు సచివాలయ పరిధిలో ప్రచారం నిర్వహించారు.

సూపర్ సిక్స్... ఎగ్గొట్టడం ఫిక్స్

- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్
- చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌తో ప్రచారం
- యడ్లపాడు గ్రామంలో నేతలకు ఆత్మీయ స్వాగతం



యడ్లపాడులో ప్రచారం చేస్తున్న అభ్యర్థులు అనిల్‌కుమార్, కావటి మనోహర్ నాయుడు



బైక్‌లతో ర్యాలీగా వస్తున్న కార్యకర్తలు

యడ్లపాడు: అధికారమే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం మేనిఫెస్టోను రూపొందించిన సూపర్ సిక్స్ హామీలు కూటమి నేతలు ఎగ్గొట్టడం ఖాయం అని వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో శుక్రవారం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన నాయకులకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. వైఎస్సార్ సీపీ 58 నెలల కాలంలో ప్రజలకు చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధి, గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరాలను తెలియజేశారు. రెండు ఎస్సీ కాలనీలు, బీసీ కాలనీ, గ్రామంలోని ప్రధాన వీధుల్లో హైవే సర్వీసు మార్గంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ మోసం చేయడం బాబూ నైజం అని విమర్శించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీ శ్రీనివాస గ్రానైట్స్, ఉప్పుమాగులూరు గ్రామము, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా. వారి తరుపున మేనేజింగ్ పార్టనర్, సర్వాన్ సింగ్ క్లెయిర్ కేరాఫ్ హౌజ్‌సింగ్ క్లెయిర్ వారి వద్ద నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియజేయునది

ఈ దిగువ షెడ్యూలు దాఖలా 1వ అయిటము భూమి జంధ్రాజుపల్లి సురేష్ తండ్రి పిచ్చియ్యకు ది.7-9-2012న మార్టూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దాఖలు దస్తావేజు నెం.3061/ 2012 ద్వారా సంక్రమించి అతని యొక్క స్వాధీన హక్కు భుక్తములలో యున్నది. అయిటం నెం.3 షెడ్యూలు దాఖలు ఆస్తి జంధ్రాజుపల్లి రమేష్ తండ్రి పిచ్చయ్యకు ది.12-11-2021న మార్టూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దాఖలు దస్తావేజు నెం.4286/2021 ద్వారా సన్ను మరియు వారసత్వ రీత్యా సంక్రమించి వీరియొక్క స్వాధీన హక్కు భుక్తములలో యున్నది. అయిటం నెం.2 షెడ్యూలు దాఖలా భూమి జంధ్రాజుపల్లి తండ్రి దేవసహాయమునకు వారసత్వరీత్యా సంక్రమించి వీరియొక్క స్వాధీన హక్కు భుక్తములలో కలదు. సదరు షెడ్యూల దాఖలా భూములను వారు విక్రయింప చూపగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఖరారు పడినందున సదరు షెడ్యూలు ఆస్తి భూమి కొనుగోలుపై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలుగాని, అభ్యంతరములు గాని వున్న యెడల ఈ క్రింది తెలుపబడిన చిరునామాకు ఏడు రోజులు లోపల తెలుపగలరని యిందు మూలముగా తెలియపరచడమైనది. సదరు ఆక్షేపణలు/ అభ్యంతరాలు ఏడు రోజులు లోపల తెలియజేయని యెడల సదరు భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి, నా క్లయింటు పై వారి వద్ద నుండి సక్రమమైన రిజిష్టరు దస్తావేజు పొందగలరని తెలియజేయడమైనది.

షెడ్యూలు

1వ అయిటము: ఒంగోలు రి॥డి॥ మార్టూరు సబ్ రి॥డి॥ యిలాక, ఉప్పుమాగులూరు గ్రామ పంచాయితీలోని, ఉప్పుమాగులూరు గ్రామ సే॥నెం. 539/సి.ఎ.2 యం.1.69ట్లు మంజూలే. దీనిలు ఆస్తికి హద్దులు: **తూర్పు:** నా తాలూకు భూమి, **దక్షిణం:** జంధ్రాజుపల్లి ఆదాము గారి భూమి, **పడమర:** జూపల్లి అంజనేయులు గారి భూమి, **ఉత్తరము:** మాజేటి పున్నయ్య వగైరాలు భూమి. ఈ హద్దుల మధ్య విస్తీర్ణము య. 0.90 సెంట్లు భూమి మాత్రము.

2వ అయిటము: డిటో॥ గ్రామ సర్వే నెం.539/సి.బి. య.1.90 సెంట్లుకు హద్దులు. **తూర్పు:** జంధ్రాజుపల్లి రమేష్ భూమి, **దక్షిణము:** జంధ్రాజుపల్లి రమేష్ మరియు సురేష్ వారల భూమి, **పడమర:** జూపల్లి అంజనేయులు గారి భూమి, **ఉత్తరము:** శ్రీ శ్రీనివాస క్వారీ వారి భూమి. ఈ హద్దుల మధ్య య.1.90 సెంట్లు భూమి మాత్రమే.

3వ అయిటము: (1) డిటో గ్రామము, డిటో గ్రామ సర్వే నెం.537/1ఎ2లో విస్తీర్ణము, య.0.85 సెంట్లున్ను, 537/1బి/1బిలో య.0.16 సెంట్లున్ను, పూర్తి విస్తీర్ణము: య.1.01 సెంట్లుకు హద్దులు. **తూర్పు:** జంధ్రాజుపల్లి సురేష్, **పడమర:** జూపల్లి అంజనేయులు ఇతర భూమి, **దక్షిణము:** రోడ్డు, **ఉత్తరము:** జంధ్రాజుపల్లి పిచ్చయ్య ఇతరుల భూమి. ఈ హద్దుల మధ్య య.1.01 సెంట్లు భూమి మాత్రం. (2) డిటో గ్రామము, డిటో గ్రామ సర్వే నెం.539-సిఎ2లో య.0.62 సెంట్లకు హద్దులు. **తూర్పు:** జంధ్రాజుపల్లి సురేష్ భూమి, **దక్షిణము:** నీ తాలూకు భూమి, **పడమర:** నా తాలూకు భూమి, **ఉత్తరము:** దామా వెంకట నాగరాజు భూమి. ఈ హద్దుల మధ్య య. 0.62 సెంట్లు భూమి మాత్రమే.

స్థలము: చిలకలూరిపేట
తేది. 10-05-2024


యస్. సుధాకరరెడ్డి, అడ్వకేట్
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

కొనసాగిన రీపోలింగ్

నాదెండ్ల: గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రీపోలింగ్ ప్రక్రియ కొనసాగింది. గురువారం రాత్రి చిలకలూరిపేట ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 5వ తేదిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అధికారుల తప్పిదం కారణంగా రీపోలింగ్ జరిగిన విషయం విదితమే. 1219 ఓట్లు పోలయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు సజావుగా సాగినా, ఎంపీ అభ్యర్థి పోస్టల్‌బ్యాలెట్ ఓటు రీపోలింగ్ జరిగింది. 8, 9 తేదీల్లో రీపోలింగ్ జరగ్గా, 1219కి గాను 32 ఓట్లు పోలవ్వలేదు. దీంతో తిరిగి పోలింగ్ నిర్వహించాలని ఆదేశించడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక బూత్ ఏర్పాటు చేశారు.

కొండరాళ్లను తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం

యడ్లపాడు: మండలంలోని బోయపాలెంలో వెంకట రమణ స్టోన్ క్రషర్, బాబా స్టోన్ క్రషర్‌ల నుంచి వేబిల్లులు లేకుండా కొండ రాయిని తరలిస్తున్న క్రమంలో ఈనెల 8న గుంటూరు జిల్లా మైనింగ్, విజిలెన్స్ ఏడీ శివాజీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఘటనా స్థలంలో రెండు పొక్లయిన్లు, రెండు టిప్పర్లు స్వాధీనం చేసుకుని యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



అందుబాటులోనే ఉంటా.. ఆశీర్వదించండి

- మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించండి
- రూ.150 కోట్లతో జేఎన్‌టీయూ పూర్తి
- 15 వేల మందికి ఇళ్లపట్టాలు అందజేశా
- మొత్తం రూ.2 వేల కోట్లకు పైగా సంక్షేమం, అభివృద్ధి
- నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



సాక్షి ఇంటర్వ్యూ

నరసరావుపేట: పన్నెండేళ్ల క్రితం రాజకీయాల్లోకి ప్రవేశించి 2014 నుంచి 2019వరకు, 2019 నుంచి 2024వరకు పదేళ్లపాటు నియోజకవర్గ శాసనసభ్యుడిగా వ్యవహరించిన డాక్టర్ గోపిరెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. సుమారు రూ.2వేల కోట్లకు పైగా సంక్షేమం, అభివృద్ధి అందజేశారు. మూడోసారి నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా పార్టీ తరఫున ఎన్నికల బరిలో నిలిచారు. మరో 48 గంటల్లో ప్రజల తీర్పును కోరబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో సాక్షి నిర్వహించిన ముఖాముఖీ విశేషాలు ఈవిధంగా ఉన్నాయి.

ప్రశ్న: ఈ ఐదేళ్ల ఎమ్మెల్యేగా మీరు చేసిన అభివృద్ధి ఏమిటి?

జవాబు: నేను రెండోసారి ఎమ్మెల్యే కాగానే కరోనా మహమ్మారిని సమర్థంగా ఎదుర్కొన్నాం. మౌలిక వసతులు లేని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రూ.4 కోట్ల ప్రభుత్వ నిధులు, మరికొంత దాతల సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేసి ప్రారంభించాం. అదే హాస్పిటల్‌లో 5 వేల మందికి కరోనా చికిత్సలు అందజేశాం. 2022లో నూతన జిల్లాల ఏర్పాటులో పల్నాడు జిల్లాకు నరసరావుపేటను జిల్లా కేంద్రంగా చేయించా. జిల్లా కేంద్రం కావాలనేది 72 ఏళ్ల ప్రజల కోరిక. దానిని నెరవేర్చా. లింగంగుంట్ల కాలనీలో గత రెండేళ్ల నుంచి కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు పలు జిల్లా కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అలాగే పుష్పగిరి పీఠం అగ్రహారం కింద నున్న 1497 ఎకరాల లింగంగుంట్ల భూముల సమస్యను తీర్చా. కాకాని గ్రామం వద్ద రూ.150 కోట్ల వ్యయంతో జేఎన్‌టీయూ నిర్మాణం ప్రారంభించి పూర్తిచేశాం. ఇప్పుడు నాలుగు ఏళ్ల విద్యార్థులు అక్కడనే చదువుతున్నారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశాం. రొంపిచర్లలో నవోదయ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, సంతగుడిపాడు వద్ద వెటర్నరీ కళాశాల ఏర్పాటుకు అనుమతులు మంజూరయ్యాయి. స్థలం సేకరించాం. పట్టణ నడిబొడ్డున రోటరీక్లబ్ వారిసౌజన్యంతో గడియారం స్తంభం ఏర్పాటు చేశాం. పట్టణానికి నాలుగువైపులా ఉన్న ఐదు పంచాయతీల్లోని ప్రాంతాలను పట్టణ పరిధిలోకి తీసుకొచ్చి రూ.6 కోట్ల వ్యయంతో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు ఏర్పాటు చేశాం. వార్డుల సంఖ్యను 34 నుంచి 38కు పెంచాం. కోటప్పకొండ రోడ్డులోని ప్రజల అవసరాల కోసం రూ.1.60 కోట్ల వ్యయంతో మార్కెట్ యార్డులో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టాం. సుమారు రూ.4 కోట్ల వ్యయంతో శాంతినగర్‌లోని నీటిశుద్ధి కేంద్రాలను ఆధునీకరించాం. గుంటూరురోడ్డులో ఆజాదీ పార్కు ఏర్పాటు చేశాం. గడపగడపకు ప్రభుత్వ నిధులు రూ.6.20 కోట్లతో పట్టణంలోని పలు వీధుల్లో సీసీరోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం చేశాం. కేసానుపల్లిరోడ్డులో ఆటోనగర్ ఏర్పాటుకు 20 ఎకరాలు సేకరించాం. ముఖ్యంగా నియోజకవర్గం మొత్తంపై సుమారు రూ.16 కోట్ల వ్యయంతో 150 ఎకరాల వరకు సేకరించి 15 వేల మందికి జగనన్న కాలనీల్లో ఇళ్లపట్టాలు అందజేసి ఇళ్లు నిర్మిస్తున్నాం. ఎనిమిది గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేశాం. పట్టణంలో కాపులకు, ముస్లిం సోదరులకు ఆరామక్షేత్రాలు ఏర్పాటు చేశాం. కిడ్నీ రోగుల వైద్యం కోసం ఏరియా హాస్పిటల్‌కు ఎన్ఆర్ఐల సహకారంతో రెండు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయించా. పాత హాస్పిటల్ నుంచి నూతన హాస్పిటల్‌కు వైద్యసేవలు మార్పించి మాస్టర్ డిగ్రీ పొందిన డాక్టర్లతో కార్పొరేట్ వైద్యం అందజేయిస్తున్నా. బాబాపేటలో నూతన పీహెచ్‌సీ ఏర్పాటు చేశాం. మొత్తం 56 గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్‌కేర్ సెంటర్లు నిర్మాణం చేపట్టి పూర్తి చేశాం. నాడు-నేడు కింద పలు ప్రభుత్వ స్కూళ్లను ఆధునీకరించి అన్నీ మౌలిక వసతులు ఏర్పాటు చేశాం. అసంపూర్తిగా నిర్మించిన టిడ్కో గృహాల సముదాయానికి ప్రజలు నివాసం ఉండేందుకు కావాల్సిన మౌలిక వసతులు రూ.16 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేశాం. ప్రధాన రోడ్డు నుంచి సముదాయంవరకు సీసీరోడ్డు, మధ్యలో చప్టా నిర్మాణం చేపట్టి పూర్తిచేశాం. ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేశాం. ముస్లిం సోదరులకు చెందిన జామియా మసీదు పునర్నిర్మాణంను రూ.2.5 కోట్లతో చేపట్టి పూర్తిచేశాం. 72 మంది వ్యాపారాలు చేసుకునే కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించి కొంతమేర పూర్తి చేశాం.

ప్రశ్న: మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజలకు ఏమి చేస్తారు?

జవాబు: పట్టణంలో ప్రధాన రహదారుల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్య తీరుస్తా. మొదటి గ్రేడ్ మున్సిపాల్టీగా ఉన్న పురపాలక సంఘాన్ని కార్పొరేషన్ చేసి విలీనం చేసిన ప్రాంతాలను ఇంకా అభివృద్ధి చేస్తా. ఆటోనగర్‌కు మరో 20ఎకరాలు సేకరించి లబ్ధిదారులకు అందజేస్తా. ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చిత్రాలయ థియేటర్ వద్ద మరో ఆర్‌యూబీ నిర్మాణం చేయాలి. కత్తవ చెరువు వద్ద వైఎస్సార్ స్మృతివనం, ఆహ్లాదకరమైన పార్కు నిర్మాణం చేస్తాం. వల్లపచెరువు ఆధునీకరించి పరిసర ప్రాంతాలను సుందరీకరణ చేస్తాం. ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరించి మార్కెట్ యార్డును పునర్ నిర్మిస్తాం. మున్సిపాల్టీలో కలిసిన శివారు ప్రాంతంలోని ప్రతీ ఇంటికీ తాగునీటి కుళాయి అందజేసి పూర్తిస్థాయిలో అంతర్గత రోడ్లు, సైడు డ్రెయిన్లు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుత 200 పడకల జిల్లా హాస్పిటల్‌కు అనుబంధంగా మరో 150 బెడ్ల హాస్పిటల్ నిర్మాణం చేపడతాం. మెడికల్ కళాశాల సాధనకు కృషిచేస్తాం. జేఎన్‌టీయూ కళాశాలకు యూనివర్సిటీ హోదా కల్పిస్తాం. పట్టణంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేస్తా.

ముస్లిం మైనార్టీలు జగనన్నకు అండగా ఉండాలి

ఆత్మీయ సమావేశంలో కోరిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్



ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

నరసరావుపేట: తమను ఆదరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ముస్లిం సోదరులు అందరూ అండగా నిలబడాలని పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జమిందారు పంక్షన్ హాలులో మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, డాక్టర్ జహీర్ అబ్బాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముస్లింల ఆత్మీయ సమావేశానికి ఇరువురూ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారికి ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ నాలుగుశాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత ముస్లింలు ఆ కుటుంబానికి అభిమానులుగా మారారన్నారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 67 సీట్లు వస్తే వాటిలో 80 శాతం సీట్ల గెలుపుకు మైనార్టీలే కారణమని చెప్పారు. అప్పుడు మొత్తం సీట్లలో నాలుగు సీట్లు వైఎస్సార్ సీపీ ఇవ్వగా కేవలం ఒక్కసీటు టీడీపీ ఇచ్చిందన్నారు. కనీసం ఒక్క మంత్రి పదవికూడా చంద్రబాబు ఇవ్వలేదన్నారు. 2019లో ఐదుసీట్లు వైఎస్సార్ సీపీ ఇచ్చిందన్నారు. ఎక్కువగా పురపాలక చైర్మన్లుగా ముస్లింలే అధికంగా ఉన్నారన్నారు. బీజేపీతో కలిసిన చంద్రబాబు ముస్లింలకు ఇబ్బందికరంగా మారిన ఎన్ఆర్‌సీ, సీఏఏ చట్టాలను తీసుకొస్తే తప్పేమిటని అంటున్నాడని, వాటిని ఉపసంహరించుకోమనే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. నాలుగుశాతం రిజర్వేషన్ వలన ముస్లింలలో వేలమంది డాక్టర్లు తయారవుతున్నారన్నారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి మైనార్టీలు మూల స్తంభాలు లాంటివారన్నారు. ఈ ఎన్నికల్లో ఏడు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో మైనార్టీ వ్యక్తి అజీజ్‌ఖాన్‌ను రాజ్యసభకు పంపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ వి.ఖాదర్‌బాషా, డాక్టర్లు కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుధీర్‌భార్గవరెడ్డి, గడ్డం శ్రీకాంతరెడ్డి, సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, షేక్ మహబూబు బాషా, షేక్ కరిముల్లా, పాదిలే ఖాజా, ఎంఐఎం నాయకులు షేక్ కరిముల్లా, మౌలాలి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

నరసరావుపేట రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితారెడ్డి కోరారు. మండలంలోని లింగంగుంట్ల, కేసానుపల్లి పరిధిలోని ఎల్‌టీ నగర్‌లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో సీఎం జగన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి చేపట్టిన అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి అవకాశం ఇవ్వాలని తెలిపారు. లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయ కృష్ణారెడ్డి, మారూరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం అందజేస్తున్న డాక్టర్ సుస్మితారెడ్డి

టీడీపీ మూకల దాడిలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు గాయాలు

రొంపిచర్ల: వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ గుండాలు దాడిచేసి గాయపర్చిన సంఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో నరసరావుపేట-చేజర్ల మార్గంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. పిల్లకత్తుల నాగరాజు, యల్లబోయిన కోటేశ్వరరావు మోటారు సైకిల్‌పై కొత్తపల్లికి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గంగూరి కోటేశ్వరరావు, పఠాన్‌సైదా దారికాచి సీసాలు, కర్రలతో తలపై కొట్టారు. నాగరాజుకు తలకు తీవ్ర గాయంకాగా, కోటేశ్వరరావుకు స్వల్ప గాయమైంది. ఇరువురూ నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కాగా, టీడీపీ నాయకుడు డాక్టర్ ఓగూరి కోటయ్య కొత్తపల్లి గ్రామంలో ప్రచారం చేస్తూ రెచ్చగొట్టే వాఖ్యలు చేశారని, ఓటర్లను బెదిరించారని మహిళలు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీ శ్రీనివాస గ్రానైట్స్, ఉప్పుమాగులూరు గ్రామము, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా. వారి తరుపున మేనేజింగ్ పార్టనర్, సర్వాన్ సింగ్ క్లెయిర్ కేరాఫ్ హాజరెసింగ్ క్లెయిర్ వారి వద్ద నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియజేయునది

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా 1వ అయిటము భూమి జంధ్రాజుపల్లి సురేష్ తండ్రి పిచ్చయ్యకు ది.7-9-2012న మార్టూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దాఖలు దస్తావేజు నెం.3061/ 2012 ద్వారా సంక్రమించి అతని యొక్క స్వాధీన హక్కు భుక్తములలో యున్నది. అయిటం నెం.3 షెడ్యూలు దాఖలు ఆస్తి జంధ్రాజుపల్లి రమేష్ తండ్రి పిచ్చయ్యకు ది.12-11-2021న మార్టూరు సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దాఖలు దస్తావేజు నెం.4286/2021 రు ద్వారా నమ్ము మరియు వారసత్వ రీత్యా సంక్రమించి వీరియొక్క స్వాధీన హక్కు భుక్తములలో యున్నది. అయిటం నెం.2 షెడ్యూలు దాఖలా భూమి జంధ్రాజుపల్లి తండ్రి దేవసహాయమునకు వారసత్వరీత్యా సంక్రమించి వీరియొక్క స్వాధీన హక్కు భుక్తములలో కలదు. సదరు షెడ్యూలు దాఖలా భూములను వారు విక్రయింప చూపగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఖరారు పడినందున సదరు షెడ్యూలు ఆస్తి భూమి కొనుగోలుపై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలుగాని, అభ్యంతరములు గాని వున్న యెడల ఈ క్రింది తెలుపబడిన చిరునామాకు ఏడు రోజులు లోపల తెలుపగలరని యిందు మూలముగా తెలియపరచనైనది. సదరు ఆక్షేపణలు/అభ్యంతరాలు ఏడు రోజులు లోపల తెలియజేయని యెడల సదరు భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి, నా క్లయింటు పై వారి వద్ద నుండి సక్రమమైన రిజిష్టరు దస్తావేజు పొందగలరని తెలియజేయడమైనది.

షెడ్యూలు:

1వ అయిటము: ఒంగోలు రి॥ డి॥ మార్టూరు సబ్ రి॥ డి॥ యిలాక, ఉప్పుమాగులూరు గ్రామ పంచాయితీలోని, ఉప్పుమాగులూరు గ్రామ స॥ నెం. 539/సి.ఎ.2 యం.1.69కు మంజుమలే. దీనిలు ఆస్తికి హద్దులు: తూర్పు: నా తాలూకు భూమి, దక్షిణం: జంధ్రాజుపల్లి ఆదాము గారి భూమి, పడమర: జూపల్లి అంజనేయులు గారి భూమి, ఉత్తరము: మాచేటి వున్నయ్య వగైరాలు భూమి. ఈ హద్దుల మధ్య విస్తీర్ణము య. 0.90 సెంట్లు భూమి మాత్రము.

2వ అయిటము: డిటో॥ గ్రామ సర్వే నెం.539/సి.బి. య.1.90 సెంట్లుకు హద్దులు. తూర్పు: జంధ్రాజుపల్లి రమేష్ భూమి, దక్షిణము: జంధ్రాజుపల్లి రమేష్ మరియు సురేష్ వారల భూమి, పడమర: జూపల్లి అంజనేయులు గారి భూమి, ఉత్తరము: శ్రీ శ్రీనివాస క్వారీ వారి భూమి. ఈ హద్దుల మధ్య య.1.90 సెంట్లు భూమి మాత్రమే.

3వ అయిటము: (1) డిటో గ్రామము, డిటో గ్రామ సర్వే నెం.537/1ఎ2లో విస్తీర్ణము, య.0.85 సెంట్లున్ను, 537/1బి/1బిలో య.0.16 సెంట్లున్ను, పూర్తి విస్తీర్ణము: య.1.01 సెంట్లుకు హద్దులు. తూర్పు: జంధ్రాజుపల్లి సురేష్, పడమర: జూపల్లి అంజనేయులు వగైరా భూమి, దక్షిణము: రోడ్డు, ఉత్తరము: జంధ్రాజుపల్లి పిచ్చయ్య వగైరుల భూమి. ఈ హద్దుల మధ్య య.1.01 సెంట్లు భూమి మాత్రం. (2) డిటో గ్రామము, డిటో గ్రామ సర్వే నెం.539-సిఎ2లో య.0.62 సెంట్లకు హద్దులు. తూర్పు: జంధ్రాజుపల్లి సురేష్ భూమి, దక్షిణము: నా తాలూకు భూమి, పడమర: నా తాలూకు భూమి, ఉత్తరము: దామా వెంకట నాగరాజు భూమి. ఈ హద్దుల మధ్య య. 0.62 సెంట్లు భూమి మాత్రమే.

స్థలము: చిలకలూరిపేట తేది. 10-05-2024	యస్. సుధాకరరెడ్డి, అడ్వకేట్ చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

రహదారులపై అభివృద్ధి పరుగులు

- రోడ్ల ఏర్పాటుకు సహకరించిన గడపగడపకు మన ప్రభుత్వ నిధులు
- నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



కోటప్పకొండ రోడ్డు స్కూలు వద్దనున్న వీధుల్లో వేసిన రహదారి



తాళ్లూరునగర్‌లో వేసిన సీసీరోడ్డు



సాంబశివరావు పేట చర్చిరోడ్డులో వేసిన రహదారి

ఇదిగో.. మార్పు

నరసరావుపేట: రోడ్లు అభివృద్ధికి చిహ్నాలు.. ఈ నానుడిని విజ్ఞత కల్గిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాటించి అనుసరించారు. గత ఐదేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో ప్రజలు రాకపోకలు సాగించేందుకు కావల్సిన రోడ్లను అభివృద్ధి చేయడంలో ప్రాధాన్యత చూపారు. ముఖ్యంగా పురపాలక పరిధిలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన గడపగడపకు మన ప్రభుత్వ నిధులు కూడా కొంత సహకారాన్ని ఇచ్చాయి. ఈ నిధులు మొత్తం 34 వార్డులకు రూ.6.20 కోట్లు విడుదలయ్యాయి. వీటితో పాటు 14, 15వ ఫైనాన్స్ నిధులు, పురపాలక సంఘానికి చెందిన సాధారణ నిధులు మొత్తం రూ.8.87 కోట్లతో సీసీరోడ్లను అభివృద్ధి చేశారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ గోపిరెడ్డి అధికారం తోడు కావటంతో పట్టణానికి నాలుగువైపులా ఉన్న పంచాయతీలైన యల్లమంద, లింగంగుంట్ల, రావిపాడు, ఇసప్పాలెం, కేసానుపల్లి పరిధిలోని పట్టణ శివారు ప్రాంతాలను పురపాలక పరిధిలోకి తీసుకొచ్చారు. వారందరికీ కావల్సిన రోడ్లను అభివృద్ధి చేశారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వంలో పట్టణంలో నిరాదరణకు గురైన ప్రాంతాల్లో సైతం రోడ్లను నిర్మించారు. బరంపేట శిశుమందిరం ఎదురురోడ్డులోను, అక్కడి నుంచి బైపాస్‌రోడ్డు వరకు వేసిన సీసీరోడ్డుతో ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయి. అలాగే రెడ్డినగర్ నుంచి బైపాస్‌రోడ్డుకు సీసీరోడ్డుతో పాటు మరోవైపు బీటీరోడ్డు నిర్మాణం కూడా చేసి ప్రజలకు చెందిన వాహనాలు, పాదచారులు సులభంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకునే వెసులుబాటును కల్పించారు.

కోటప్పకొండ రోడ్డులోని సాంబశివరావు పేట, శ్రీనివాసనగర్, వెంగళరెడ్డికాలనీ శివారు ప్రాంతాల్లోని ప్రజలకోసం వందల మీటర్ల సీసీరోడ్ల నిర్మాణం చేశారు. దీంతో ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవటం విశేషం. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గుంటూరు-కర్నూలురోడ్డు నుంచి లింగంగుంట్ల మీదుగా సత్తెనపల్లిరోడ్డు క్రాస్‌చేస్తూ గుంటూరురోడ్డు వరకు వేసిన 10 కిలోమీటర్ల బైపాస్ బీటీ రోడ్డు వాహనదారులకు సౌకర్యవంతంగా తయారైంది.

నేడు వైఎస్సార్ సీపీ భారీ బైకు ర్యాలీ

నరసరావుపేట: పట్టణంలో శనివారం నిర్వహించే ఎన్నికల ప్రచారం ముగింపు బైకు భారీ ర్యాలీ మహోత్సవానికి అందరూ కదలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన 20వ వార్డు ఎన్నికల ప్రచారంలో మీడియాతో మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం రెండుగంటలకు రెడ్డినగర్‌లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభమౌతుందన్నారు. పల్నాడు రోడ్డులోని గవర్నమెంట్ హాస్పిటల్, గడియార స్తంభం, శివునిబొమ్మ, మల్లమ్మ సెంటర్, ఫ్లై ఓవర్ పై నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా ప్రకాష్ నగర్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు.

నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



రొంపిచర్ల: మండలంలోని విప్పర్లపల్లి, మునమాక, వడ్లమూడివారి పాలెం గ్రామాల్లో మాజీ ఎంపీపీ టి.మంగమ్మ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జాన్‌సైదా, రామిరెడ్డి, మస్తాన్‌వలి, సయ్యద్ కరిముల్లా, బాడిశ రత్తయ్య, జెక్కిరెడ్డి కాశిరెడ్డి, ఇ.రంగారెడ్డి పాల్గొన్నారు.

వెబ్ కెమెరాలు, బందోబస్తు ఏర్పాటు చేయండి

రొంపిచర్ల: వడ్లమూడివారిపాలెం గ్రామంలోని 59వ నెంబర్ బూత్‌లో గ్రామంలోని ఎస్టీ, ఎస్సీ, బీసీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. అయితే గతంలో ఈ బూత్ వద్ద పలు రకాల గొడవలు, బాంబులు విసురుకోవటం లాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ఆ బూత్‌లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగే 60వ నెంబర్ బూత్‌లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశారు.